క్లుప్తంగా

వారోత్సవాలను విజయవంతం చేయాలి



ఆర్మూర్‌టౌన్: ఈనెల 24 నుంచి 30 వరకు నిర్వహించనున్న సత్యశోధక సమాజ్ వారోత్సవాలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ అన్నారు. వారోత్సవాల్లో భాగంగా కుల నిర్మూలన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల నిర్మూలన సదస్సులకు విద్యార్థులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలన్నారు. నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పెంచివ్వాలి

రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు పింఛన్లను పెంచి అందించాలని దివ్యాంగులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఆధ్వర్యంలో రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జీపీ కార్యదర్శి ప్రేమ్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు జల్లాపురం సాయిలు, శంకర్, రాజు, సాయిలు, లక్ష్మీ, గంగామణి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



బోధన్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత ఐక్యరైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. నాయకులు పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్, పడాల శంకర్, రవి, గంగాధర్, సిద్ద పోశెట్టి, సుల్తాన్ సాయిలు, శ్రీపతి మల్లేష్,సీతారాం,సుదర్శన్, హన్మాండ్లు, హమీద్, మక్కన్న, లక్ష్మణ్, బాలయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం



వర్ని: మోస్రా మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన గ్రంథాలయ భవనాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైబ్రరీల్లో పుస్తకాలు అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు.

'డబుల్' బిల్లులు చెల్లించాలి



రుద్రూర్: కోటగిరి మండలంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులను లబ్ధిదారులకు వెంటనే చెల్లించాలని అఖిల పక్షం (బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు కోటగిరిలోని ప్రధాన చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేస్తే రాజకీయాలకు అతీతంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎముల నవీన్, విఠల్ గౌడ్, తెల్ల రవికుమార్, మోరే కిషన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం



రుద్రూర్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. పోతంగల్‌లో సోమవారం కోటగిరి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, నాయకులు షాహీద్, పుప్పాల శంకర్, కొట్టం మనోహర్, గంధపు పవన్‌కుమార్ పాల్గొన్నారు.



హున్సాలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకువెళ్తున్న మహిళలు



సాలంపాడ్ గ్రామంలో..



హంగర్గ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ..



హున్సా గ్రామ కూడలిలో బతుకమ్మలను ఏర్పాటు చేసి, కోలాటం ఆడుతున్న మహిళలు



సాలూర మండల కేంద్రంలో..



సాలంపాడ్ గ్రామంలో..



చిక్కడపల్లి గ్రామంలో.

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటా మహిళలు, యువతులు ఉదయం నుంచే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను గ్రామ కూడళ్లల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువతులు 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..' 'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ' వంటి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పలువురు బతుకమ్మల చుట్టూ కోలాటం ఆడుతూ నృత్యం చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గ్రామాల్లో సందడి నెలకొంది. అనంతరం డప్పు వాయిద్యాల నడుమ బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే వెంట తెచ్చుకున్న సద్దులను బంధుమిత్రులతో కలిసి ఆరగించారు.



పెగడపల్లి గ్రామంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



కమ్మర్‌పల్లిలోని ఉషాజ్యోతి స్కూల్‌లో బతుకమ్మతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బతుకమ్మ కుంట పరిశీలన

బోధన్‌టౌన్(బోధన్): బతుకమ్మ పండుగ నేపథ్యంలో పట్టణంలోని రాకాసీపేట్‌లో గల బతుక మ్మ కుంట, హనుమాన్ టేకిడీలోని బతుకమ్మ ఘాట్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, నాయకులు పరిశీలించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని కమిషనర్ అన్నారు.



స్వదేశీ వస్తువుల వినియోగంతో వికసిత్ భారత్ సాధ్యం



ఆర్మూర్‌టౌన్: ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించడం ద్వారానే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని, ఇందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ నాయకులు కలిగోట గంగాధర్ అన్నారు. పట్టణంలోని నాగలింగేశ్వర ఆలయంలో స్వదేశీ జాగరణ మంచ్ ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. నాయకులు కలిగోట ప్రశాంత్, పిట్ల శ్రీధర్, తోట నారాయణ, సత్య శ్రీనివాస్, గజవాడ రాజయ్య, పడిగేల్ శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ ఉపాధ్యాయులు రెడ్డి ప్రకాష్, గుర్రం వెంకటరమణ ఉన్నారు.

ఆలయానికి రూ.5లక్షల విరాళం



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న నీలకంఠేశ్వర శివాలయంలో విగ్రహాల ఏర్పాటుకు సోమవారం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న యాదవ్ రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఒడ్డెన్న యాదవ్‌ను గ్రామస్తులు, వీడీసీ ప్రతినిధులు అభినందించారు. వీడీసీ సభ్యులు తలారి నర్సయ్య, వెల్మల శ్రీనివాస్, లక్ష్మన్, పిట్ల హన్మాండ్లు, దుంపటి గంగాధర్, చౌడ లక్ష్మన్, డి సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం



రామన్నపేట్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌భాస్కర్

వేల్పూర్: ప్రజలకు ఎటువంటి ఖర్చు లేకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ అన్నారు. వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'న్యాయ చైతన్య సదస్సు' నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. సంవత్సర ఆదాయం రూ. 3లక్షల లోపు ఉన్న అన్ని వర్గాల ప్రజలకు డిస్ట్రిక్ లీగల్ సెల్ ఉచిత న్యాయ సేవలను అందిస్తుందన్నారు. ఏ సమస్య ఉన్నా తెల్ల కాగితంపై రాసి ఇస్తే లాయర్‌ను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. హత్య, లైంగిక దాడి వంటి కేసుల్లో బాధితులకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా నష్ట పరిహారం అంది స్తామని వెల్లడించారు. సీనియర్ లాయర్లు బాస రాజేశ్వర్, ఆశా నారాయణ, మోర్తాడ్ ఎస్సై రాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీధర్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, కార్యదర్శి రమేశ్, కారోబార్ మహేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని కంఠం గ్రామంలో పలు అభివృద్ధి పనులను సోమవారం నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ప్రారంభించారు. గ్రామ అధ్యక్షుడు చిరంజీవి, ప్రసాద్, గౌతమ్, పోశెట్టి, అశోక్, లింగం, సురేష్, లక్ష్మణ్, ప్రసాద్, ప్రణీత్ పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు అందించాలి



బాల్కొండ మండలం కిసాన్‌నగర్ పీహెచ్‌సీలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో



చౌట్‌పల్లి పీహెచ్‌సీలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బాల్కొండ: ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్, మెండోరా మండలం పోచంపాడ్ పీహెచ్‌సీల్లో సోమవారం ఆమె 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్' వైద్య శిబిరాలను తనిఖీ చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యాధికారులు స్రవంతి, రాకేశ్ తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్' వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 231 మంది మహిళలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్‌ఈవో చింత స్వతనారాయణ, సూపర్‌వైజర్ స్వరూప, ల్యాబ్ టెక్నిషియన్ పవన్ కుమార్, రాంబాబు, ఫార్మసిస్ట్ అరుణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్ పీహెచ్‌సీలో..

రెంజల్(బోధన్): రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించారు. డాక్టర్ షహిస్తా ఫిర్దోస్, హెచ్‌ఈవో రవీందర్, సూపర్‌వైజర్ సురేందర్, రాణి, మాలాన్‌బీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



రెంజల్ ఆస్పత్రిలో..

మళ్లీ తెగిపడిన విద్యుత్ తీగలు



నవీపేట్ తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

నవీపేట: మండల కేంద్రంలోని బర్కత్‌పుర కాలనీలో మళ్లీ 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి కిందపడ్డాయి. రెండు రోజుల కిందట స్తంభాన్ని టిప్పర్ ఢీకొనడంతో వైర్లు తెగి, ఇళ్లపై పడ్డాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ట్రాన్స్‌కో సిబ్బంది వైర్లను సరిచేసినా, మళ్లీ సోమవారం తెగిపడ్డాయి. ఎలాంటి ప్రమాదం జరగలేదు. బిగింపు పూర్తిచేశామని, జాయింట్ల దగ్గర స్పార్క్ రావడంతో తీగలు తెగిపడ్డాయని ట్రాన్స్‌కో ఏఈ ఆనంద్ తెలిపారు. మరమ్మతులు పూర్తి చేశామన్నారు. ఇదిలా ఉండగా ఇళ్ల పైనుంచి వెళ్తున్న తీగలను తొలగించాలని జనవికాస్ సేవా సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నవీపేట్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వినతి పత్రాన్ని డీటీ రంజిత్ కుమార్, ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్‌రెడ్డికి అందజేశారు.

బుక్ కీపింగ్ పై శిక్షణ



బాల్కొండ: ముప్కాల్‌లోని మహిళ సమాఖ్య భవనంలో సోమవారం మండలంలోని మహిళా సమాఖ్య వీవోఏలకు సోమవారం బుక్ కీపింగ్‌పై ఆడిటర్ మధు శిక్షణ ఇచ్చారు. అప్పులు, పొదుపులను పుస్తకాల్లో క్రమం తప్పకుండ రాయాలని వారికి సూచించారు. ఏపీవో హిమబాల, సీసీలు విజయలక్ష్మీ, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





బోధన్‌లోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.. వన్నెల్(బి)లో కలశాల ఊరేగింపు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా మండలాలు, గ్రామాల్లో వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి, దుర్గామాత్ర విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకుముందు అమ్మవార్లను డప్పువాయిద్యాల నడుప ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం మండపాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు.



సాలూరలో కొలువుదీరిన అమ్మవారు



ఆర్మూర్‌లో దుర్గామాతను తీసుకువస్తున్న యువకులు



డొంకేశ్వర్‌లో..



నందిపేటలో..



ఆర్మూర్‌లో దుర్గామాత ఊరేగింపులో డప్పుకళాకారుల విన్యాసం

సంక్షిప్తం

జీపీ భవనం నిర్మాణానికి భూమిపూజ



మాక్లూర్: మండలంలోని డీకంపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం మండల అభివృద్ధి అధికారి గంగాధర్ భూమిపూజ చేశారు. ఏఈ సూర్య, కార్యదర్శి దినేష్, మాజీ సర్పంచ్ సాధుల్ భోజన్న, కాంట్రాక్టర్ కటుకం వెంకన్న, గ్రామస్తులు వినోద్ పాల్గొన్నారు.

చౌడమ్మ ఆలయంలో పూజలు

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని సిహెచ్ కొండూరు గ్రామంలోగల చౌడమ్మ దేవి ఆలయంలో సోమవారం ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సుచరితరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామస్తులు ఆలయంలో పూజలు నిర్వహించారు. సాయి, మహేందర్, రాజా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: కోటార్మూర్‌లో ఇరిగేషన్ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలిపివేసి, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు పూజ నరేందర్, అగ్గు క్రాంతి తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

రుద్రూర్: పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామానికి చెందిన మొండేరీ భీమయ్య రెండు నెలల క్రితం ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సోమవారం ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి ఎస్సై సునీల్ అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: ముప్కాల్ వీడీసీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షుడిగా కట్ట మహేశ్, కార్యదర్శిగా కల్లు ప్రదీప్, కోశాధికారిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా రవి, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నుకోబడ్డారు. వీడీసీ మాజీ అధ్యక్షుడు సిద్ద రమేశ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంజార నాయకుల ముందస్తు అరెస్ట్

బోధన్‌టౌన్(బోధన్): లంబాడాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలనే అంశాన్ని నిరసిస్తూ సీఎం ఇల్లు ముట్టడికి వెళుతున్న బంజారా నాయకులను సోమవారం పోలీసులు ముందుస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జాదవ్ ప్రవీణ్ నాయక్, బదావత్ శ్రీనివాస్, దూప్‌సింగ్ ఉన్నారు.

పీపీ దయాకర్‌గౌడ్‌కు సన్మానం



ఆర్మూర్: జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన దయాకర్‌గౌడ్‌ను సోమవారం ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, సభ్యులు, మాజీ కౌన్సిలర్లు కొంతం మురళీధర్, పూల నర్సయ్య, శ్రీమన్నారాయణగౌడ్, అజ్జు, ఫయాం, గుండోళ్ల వెంకటగిరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

రుద్రూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో విధులు నిర్వహించే కార్మికులు వహీద్, శ్రీనుకు మెరుగైన వైద్యం అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు నన్నేసాబ్ క్షతగాత్రులను పరామర్శించారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్టు

బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లి గ్రామంలో పేకాట స్థావరం దాడి చేసినట్లు ఎస్సై మచ్చేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. అలాగే వారి వద్ద నుంచి రూ.16,530లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

రుద్రూర్: మండలంలో పోలీసులు ఇటీవల డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టగా నిజామాబాద్‌కు చెందిన షేక్ బాబు అనే వ్యక్తి మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా, జడ్జి అతడికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

వారోత్సవాలను విజయవంతం చేయాలి



ఆర్మూర్‌టౌన్: ఈనెల 24 నుంచి 30 వరకు నిర్వహించనున్న సత్యశోధక సమాజ్ వారోత్సవాలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ అన్నారు. వారోత్సవాల్లో భాగంగా కుల నిర్మూలన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల నిర్మూలన సదస్సులకు విద్యార్థులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలన్నారు. నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పెంచివ్వాలి

రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు పింఛన్లను పెంచి అందించాలని దివ్యాంగులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఆధ్వర్యంలో రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జీపీ కార్యదర్శి ప్రేమ్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు జల్లాపురం సాయిలు, శంకర్, రాజు, సాయిలు, లక్ష్మీ, గంగామణి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



బోధన్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత ఐక్యరైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. నాయకులు పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్, పడాల శంకర్, రవి, గంగాధర్, సిద్ద పోశెట్టి, సుల్తాన్ సాయిలు, శ్రీపతి మల్లేష్,సీతారాం,సుదర్శన్, హన్మాండ్లు, హమీద్, మక్కన్న, లక్ష్మణ్, బాలయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం



వర్ని: మోస్రా మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన గ్రంథాలయ భవనాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైబ్రరీల్లో పుస్తకాలు అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు.

'డబుల్' బిల్లులు చెల్లించాలి



రుద్రూర్: కోటగిరి మండలంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులను లబ్ధిదారులకు వెంటనే చెల్లించాలని అఖిల పక్షం (బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు కోటగిరిలోని ప్రధాన చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేస్తే రాజకీయాలకు అతీతంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎముల నవీన్, విఠల్ గౌడ్, తెల్ల రవికుమార్, మోరే కిషన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం



రుద్రూర్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. పోతంగల్‌లో సోమవారం కోటగిరి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, నాయకులు షాహీద్, పుప్పాల శంకర్, కొట్టం మనోహర్, గంధపు పవన్‌కుమార్ పాల్గొన్నారు.



హున్సాలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకువెళ్తున్న మహిళలు



సాలంపాడ్ గ్రామంలో..



హంగర్గ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ..



హున్సా గ్రామ కూడలిలో బతుకమ్మలను ఏర్పాటు చేసి, కోలాటం ఆడుతున్న మహిళలు



సాలూర మండల కేంద్రంలో..



సాలంపాడ్ గ్రామంలో..



చిక్కడపల్లి గ్రామంలో.

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటా మహిళలు, యువతులు ఉదయం నుంచే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను గ్రామ కూడళ్లల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువతులు 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. ' 'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ' వంటి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పలువురు బతుకమ్మల చుట్టూ కోలాటం ఆడుతూ నృత్యం చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గ్రామాల్లో సందడి నెలకొంది. అనంతరం డప్పు వాయిద్యాల నడుమ బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే వెంట తెచ్చుకున్న సద్దులను బంధుమిత్రులతో కలిసి ఆరగించారు.



పెగడపల్లి గ్రామంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



కమ్మర్‌పల్లిలోని ఉషాజ్యోతి స్కూల్‌లో బతుకమ్మతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బతుకమ్మ కుంట పరిశీలన

బోధన్‌టౌన్(బోధన్): బతుకమ్మ పండుగ నేపథ్యంలో పట్టణంలోని రాకాసీపేట్‌లో గల బతుక మ్మ కుంట, హనుమాన్ టేకిడీలోని బతుకమ్మ ఘాట్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, నాయకులు పరిశీలించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని కమిషనర్ అన్నారు.



స్వదేశీ వస్తువుల వినియోగంతో వికసిత్ భారత్ సాధ్యం



ఆర్మూర్‌టౌన్: ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించడం ద్వారానే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని, ఇందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ నాయకులు కలిగొట గంగాధర్ అన్నారు. పట్టణంలోని నాగలింగేశ్వర ఆలయంలో స్వదేశీ జాగరణ మంచ్ ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. నాయకులు కలిగొట ప్రశాంత్, పిట్ల శ్రీధర్, తోట నారాయణ, సత్య శ్రీనివాస్, గజవాడ రాజయ్య, పడిగేల్ శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ ఉపాధ్యాయులు రెడ్డి ప్రకాష్, గుర్రం వెంకటరమణ ఉన్నారు.

ఆలయానికి రూ.5లక్షల విరాళం



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న నీలకంఠేశ్వర శివాలయంలో విగ్రహాల ఏర్పాటుకు సోమవారం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న యాదవ్ రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఒడ్డెన్న యాదవ్‌ను గ్రామస్తులు, వీడీసీ ప్రతినిధులు అభినందించారు. వీడీసీ సభ్యులు తలారి నర్సయ్య, వెల్మల శ్రీనివాస్, లక్ష్మన్, పిట్ల హన్మాండ్లు, దుంపటి గంగాధర్, చౌడ లక్ష్మన్, డి సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

వేల్పూర్: ప్రజలకు ఎటువంటి ఖర్చు లేకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ అన్నారు. వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'న్యాయ చైతన్య సదస్సు' నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. సంవత్సర ఆదా యం రూ. 3లక్షల లోపు ఉన్న అన్ని వర్గాల ప్రజలకు డిస్ట్రిక్ లీగల్ సెల్ ఉచిత న్యాయ సేవలను అందిస్తుందన్నారు. ఏ సమస్య ఉన్నా తెల్ల కాగితంపై రాసి ఇస్తే లాయర్‌ను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. హత్య, లైంగిక దాడి వంటి కేసుల్లో బాధితులకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా నష్ట పరిహారం అంది స్తామని వెల్లడించారు. సీనియర్ లాయర్లు బాస రాజేశ్వర్, ఆశా నారాయణ, మోర్తాడ్ ఎస్సై రాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీధర్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, కార్యదర్శి రమేశ్, కారోబార్ మహేశ్ పాల్గొన్నారు.



రామన్నపేట్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌భాస్కర్

అభివృద్ధి పనుల ప్రారంభం



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని కంఠం గ్రామంలో పలు అభివృద్ధి పనులను సోమవారం నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ప్రారంభించారు. గ్రామ అధ్యక్షుడు చిరంజీవి, ప్రసాద్, గౌతమ్, పోశెట్టి, అశోక్, లింగం, సురేష్, లక్ష్మణ్, ప్రసాద్, ప్రణీత్ పాల్గొన్నారు.

మళ్లీ తెగిపడిన విద్యుత్ తీగలు

నవీపేట: మండల కేంద్రంలోని బర్కత్‌పుర కాలనీలో మళ్లీ 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి కిందపడ్డాయి. రెండు రోజుల కిందట స్తంభాన్ని టిప్పర్ ఢీకొనడంతో వైర్లు తెగి, ఇళ్లపై పడ్డాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ట్రాన్స్‌కో సిబ్బంది వైర్లను సరిచేసినా, మళ్లీ సోమవారం తెగిపడ్డాయి. ఎలాంటి ప్రమాదం జరగలేదు. బిగింపు పూర్తిచేశామని, జాయింట్ల దగ్గర స్పార్క్ రావడంతో తీగలు తెగిపడ్డాయని ట్రాన్స్‌కో ఏఈ ఆనంద్ తెలిపారు. మరమ్మతులు పూర్తి చేశామన్నారు. ఇదిలా ఉండగా ఇళ్ల పైనుంచి వెళ్తున్న తీగలను తొలగించాలని జనవికాస్ సేవా సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నవీపేట్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వినతి పత్రాన్ని డీటీ రంజిత్ కుమార్, ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్‌రెడ్డికి అందజేశారు.



నవీపేట్ తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

బుక్ కీపింగ్ పై శిక్షణ



బాల్కొండ: ముప్కాల్‌లోని మహిళ సమాఖ్య భవనంలో సోమవారం మండలంలోని మహిళా సమాఖ్య వీవోఏలకు సోమవారం బుక్ కీపింగ్‌పై ఆడిటర్ మధు శిక్షణ ఇచ్చారు. అప్పులు, పొదుపులను పుస్తకాల్లో క్రమం తప్పకుండ రాయాలని వారికి సూచించారు. ఏపీవో హిమబాల, సీసీలు విజయలక్ష్మీ, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు అందించాలి



బాల్కొండ మండలం కిసాన్‌నగర్ పీహెచ్‌సీలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో



చౌట్‌పల్లి పీహెచ్‌సీలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బాల్కొండ: ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్, మెండోరా మండలం పోచంపాడ్ పీహెచ్‌సీల్లో సోమ వారం ఆమె 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్' వైద్య శిబిరాలను తనిఖీ చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సే వలను అందించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యాధికారులు స్రవంతి, రాకేశ్ తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్' వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 231 మంది మహిళలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఈవో చింత స్వతనారాయణ, సూపర్‌వైజర్ స్వరూప, ల్యాబ్ టెక్నిషియన్ పవన్ కుమార్, రాంబాబు, ఫార్మసిస్ట్ అరుణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్ పీహెచ్‌సీలో..

రెంజల్(బోధన్): రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించారు. డాక్టర్ షహిష్టా ఫిర్దోస్, హెచ్ఈవో రవీందర్, సూపర్‌వైజర్ సురేందర్, రాణి, మాలాన్‌బీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



రెంజల్ ఆస్పత్రిలో..

ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





బోధన్‌లోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.. వన్నెల్(బి)లో కలశాల ఊరేగింపు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా మండలాలు, గ్రామాల్లో వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి, దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకుముందు అమ్మవార్లను డప్పువాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం మండపాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు.



సాలూరలో కొలువుదీరిన అమ్మవారు



ఆర్మూర్‌లో దుర్గామాతను తీసుకువస్తున్న యువకులు



డొంకేశ్వర్‌లో..



నందిపేటలో..



ఆర్మూర్‌లో దుర్గామాత ఊరేగింపులో డప్పుకళాకారుల విన్యాసం

సంక్షిప్తం

జీపీ భవనం నిర్మాణానికి భూమిపూజ



మాక్లూర్: మండలంలోని డీకంపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం మండల అభివృద్ధి అధికారి గంగాధర్ భూమిపూజ చేశారు. ఏఈ సూర్య, కార్యదర్శి దినేష్, మాజీ సర్పంచ్ సాధుల్ భోజన్న, కాంట్రాక్టర్ కటుకం వెంకన్న, గ్రామస్తులు వినోద్ పాల్గొన్నారు.

చౌడమ్మ ఆలయంలో పూజలు

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని సిహెచ్ కొండూరు గ్రామంలోగల చౌడమ్మ దేవి ఆలయంలో సోమవారం ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సుచరితరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామస్తులు ఆలయంలో పూజలు నిర్వహించారు. సాయి, మహేందర్, రాజా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: కోటార్మూర్‌లో ఇరిగేషన్ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలిపివేసి, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు పూజ నరేందర్, అగ్గు క్రాంతి తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

రుద్రూర్: పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామానికి చెందిన మొండేరీ భీమయ్య రెండు నెలల క్రితం ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సోమవారం ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి ఎస్సై సునీల్ అందజేశారు.


నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: ముప్కాల్ వీడీసీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షుడిగా కట్ట మహేశ్, కార్యదర్శిగా కల్లు ప్రదీప్, కోశాధికారిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా రవి, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నుకోబడ్డారు. వీడీసీ మాజీ అధ్యక్షుడు సిద్ద రమేశ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంజార నాయకుల ముందస్తు అరెస్ట్

బోధన్‌టౌన్(బోధన్): లంబాడాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలనే అంశాన్ని నిరసిస్తూ సీఎం ఇల్లు ముట్టడికి వెళుతున్న బంజారా నాయకులను సోమవారం పోలీసులు ముందుస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జాదవ్ ప్రవీణ్ నాయక్, బదావత్ శ్రీనివాస్, దూప్‌సింగ్ ఉన్నారు.

పీపీ దయాకర్‌గౌడ్‌కు సన్మానం



ఆర్మూర్: జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన దయాకర్‌గౌడ్‌ను సోమవారం ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, సభ్యులు, మాజీ కౌన్సిలర్లు కొంతం మురళీధర్, పూల నర్సయ్య, శ్రీమన్నారాయణగౌడ్, అజ్జు, ఫయీం, గుండోళ్ల వెంకటగిరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

రుద్రూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో విధులు నిర్వహించే కార్మికులు వహీద్, శ్రీనుకు మెరుగైన వైద్యం అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నే సాబ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు నన్నేసాబ్ క్షతగాత్రులను పరామర్శించారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్టు

బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లి గ్రామంలో పేకాట స్థావరం దాడి చేసినట్లు ఎస్సై మచ్చేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. అలాగే వారి వద్ద నుంచి రూ.16,530లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

రుద్రూర్: మండలంలో పోలీసులు ఇటీవల డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టగా నిజామాబాద్‌కు చెందిన షేక్ బాబు అనే వ్యక్తి మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా, జడ్జి అతడికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.